క్లుప్తంగా

నేడు మన్సాన్‌పల్లికి మంత్రి సబిత

మహేశ్వరం: మండల పరిధిలోని మన్సాన్‌పల్లి గ్రామం సర్వే నెంబర్ 140లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్స్ ఇళ్లను డ్రాలో ఎంపికైన లబ్ధిదారులకు ఇంటి పత్రాలను పంపిణీ చేయడానికి గురువారం ఉదయం 11 గంటలకు మంత్రి సబితారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డిలు హాజరవుతున్నారని తహసీల్దార్ మహమూద్ అలీ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులు విజయవంతం చేయాలని కోరారు.

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మేయర్


నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మేయర్

మీర్‌పేట: భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేశ్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మీర్‌పేట కార్పొరేషన్ మేయర్ దుర్గాదీప్‌లాల్ చౌహాన్ తెలిపారు. బుధవారం మంత్రాల చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ చెరువు వద్ద క్రేన్‌ను సిద్ధంగా ఉంచామని, అలాగే పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేకంగా సిబ్బందిని నియమిస్తున్నట్లు చెప్పారు. మేయర్ వెంట కమిషనర్ అల్లూరి వాణి, డీఈ గోపీనాథ్, ఏఈ శ్రీనివాసులు ఉన్నారు.

ఆ పాఠశాలపై చర్యలు తీసుకోండి


ఎంఈఓకు వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం నాయకులు

కందుకూరు: అనుమతులు లేకుండా శ్రీచైతన్య పేరుతో మండల కేంద్రంలో కొనసాగుతున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని బీజేవైఎం ఆధ్వర్యంలో బుధవారం కందుకూరు ఎంఈఓ మనోహర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం బీజేవైఎం జిల్లా నాయకుడు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ చైతన్య బ్రాండ్ పేరు చెప్పుకుని ఫీజులు దండుకుంటూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. వెంటనే పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీజేవైఎం నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

సుధీర్‌రెడ్డి విజయానికి కృషి


సమావేశంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్‌ఎస్ నాయకులు

ఎల్‌బీనగర్: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్‌బీనగర్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఘన విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి అన్నారు. బుధవారం సుధీర్‌రెడ్డి నివాసంలో మాజీ కార్పొరేటర్ల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విఠల్‌రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. త్వరలో మాజీ కార్పొరేటర్ల ఆధ్వర్యంలో చైతన్యపురిలో బీఆర్‌ఎస్ కార్యకర్తలతో భారీ సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఎల్‌బీనగర్‌లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడేలా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు ఎం. శ్రీనివాసరావు, సాగర్‌రెడ్డి, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, గజ్జల మధుసూదన్‌రెడ్డి, సంగీతాప్రశాంత్, మహేశ్, నర్సిరెడ్డి, సుజీత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీదే అధికారం

మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

యాచారం: రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ధీమావ్యక్తం చేశారు. మండలంలోని అయ్యవారిగూడ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 20 కుటుంబాలు బుధవారం రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అన్ని సర్వేలు చెబుతున్నాయని తెలిపారు. బీఆర్‌ఎస్, బీజేపీ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, యాచారం వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, అయ్యవారిగూడెం గ్రామ సర్పంచ్ గంగాలచ్చిరాం, రామకృష్ణ, జంగయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.


నేదునూరు వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా కనువిందు చేస్తున్న పూలమొక్కలు

పచ్చని చెట్లు, పూలపొన్నులతో రహదారులు పూదోటలను తలపిస్తున్నాయి. హరితహారంలో గ్రామ పంచాయతీ సిబ్బంది నాటిన మొక్కలతో శ్రీశైలం రహదారి నుంచి నేదునూరు గ్రామానికి వెళ్లే దారి పూల మొక్కలతో కళకళలాడుతోంది. రోడ్డుకు ఇరువైపులా సుమారు మూడు కి.మీ. మేర పరుచుకున్న పచ్చదనం, తీరొక్క పుష్పాలు అటుగా ప్రయాణిస్తున్న వారిని కనువిందు చేస్తున్నాయి. దీంతో ఇక్కడ సెల్ఫీలు తీసుకునేందుకు ఉత్సాహం చూపుతున్నారు.

– కందుకూరు


ఆహ్లాదాన్ని పంచుతున్న పూల మొక్కలు

కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక


పార్టీలో చేరిన వారితో బీఆర్‌ఎస్ నాయకులు

బడంగ్‌పేట్: ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనకు ఆకర్షితులైన వారు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఆ పార్టీ సీనియర్ నాయకుడు వంగేటి లక్ష్మారెడ్డి అన్నారు. బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధి బాలాపూర్ 16వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు రఘునందన్‌చారీల ఆధ్వర్యంలో బుధవారం అధికార పార్టీలో చేరగా.. వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించి మాట్లాడారు. విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి చొరవతోనే కార్పొరేషన్‌తో పాటు మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, రూ.వందల కోట్లతో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను చూసే బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిగురింత శ్రీరామ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు గిరీష్, కొప్పుల రాజు, అరవింద్‌గౌడ్, మురళి, అశ్విన్‌రెడ్డి, నితిన్‌రెడ్డి ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత


లబ్ధిదారుకు చెక్కు అందజేస్తున్న సర్పంచ్ తదితరులు

కందుకూరు: సీఎంఆర్‌ఎఫ్ పథకం పేదలకు వరంలా మారిందని సర్పంచ్ గొరిగె కలమ్మ, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు డి.రజిత అన్నారు. మండల పరిధి ఆకులమైలారానికి చెందిన చింతల మంజుల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందారు. చికిత్స ఖర్చుల నిమిత్తం పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్ సహకారంతో మంత్రి సబితారెడ్డి ద్వారా సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. రూ.25 వేలు మంజూరయ్యాయి. ఆ చెక్కును బుధవారం లబ్ధిదారుకు అందజేశారు. ఇందులో ఉప సర్పంచ్ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ నందీశ్వర్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శంకరి తిరుపతయ్య, వార్డు సభ్యులు మల్లయ్య, అమరేందర్‌రెడ్డి, మహేందర్, సువర్ణ, బీరప్ప, మాజీ ఉప సర్పంచ్ అంజయ్య, నాయకులు రాజు, అచ్చన మల్లేశ్, చంద్రయ్య, ప్రభాకర్, శ్రీశైలం, సురేష్, వెంకటాచలం, చిన్న జంగయ్య, రమేష్ పాల్గొన్నారు.

పేదలకు అండగా ‘హెల్పింగ్ హ్యాండ్స్’


పేదలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న హెల్పింగ్ హ్యాండ్ సంస్థ సిబ్బంది

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలోని మురికివాడలలో నివాసం ఉంటున్న పేదలకు వైద్య సేవలు అందించేందుకు ఎన్జీవోలు ముందుకువచ్చారు. ఇందులో భాగంగానే మున్సిపాలిటీలోని 28 వార్డులలో 40 మురికివాడలలోని మైనార్టీల కోసం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్, సీడ్ యూఎస్‌ఏ సహకారంతో అల్ మదీనా హిల్స్ కాలనీలో 8వ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. సైఫ్ కాలనీ, అలైన్ కాలనీ, షాహిన్‌నగర్, వాదే సాల్తె హీన్, వాదే ముస్తఫా, తూర్ కాలనీ, పహాడీషరీఫ్, మదీనా హిల్స్, అల్ జాబ్రీ కాలనీ, న్యూ బాబానగర్‌లలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని ఫౌండేషన్ ప్రతినిధి ముజ్తబా హసన్ అస్కార్ తెలిపారు.

దివ్యాంగులకు ప్రభుత్వం అండ

మంత్రి సబితారెడ్డి


దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్లను అందజేస్తున్న మంత్రి సబితారెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటోందని, వారి సంక్షేమానికి చిత్తశుద్ధితో పని చేస్తోందని విద్యా శాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. బుధవారం జల్‌పల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆర్‌కేపురం డివిజన్ చెందిన దివ్యాంగ లబ్ధిదారులకు బ్యాటరీ ట్రై సైకిళ్లను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. దివ్యాంగులకు ఎక్కడలేని విధంగా తెలంగాణలో పెన్షన్ ఇస్తున్నామన్నారు. రూ. 40 వేల విలువ చేసే ఈ సైకిల్ ఒక్కసారి చార్జింగ్ చేస్తే 30 కిలోమీటర్లు ప్రయాణం చేస్తుందని, దివ్యాంగులు తమ పనులకు ఎవరిపై ఆధారపడకుండా సొంతగా చేసుకోవచ్చనే భరోసా కలుగుతుందన్నారు. బీఆర్‌ఎస్ ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు నగేష్ మాట్లాడుతూ... ఆర్‌కేపురం డివిజన్ కి చెందిన ఆరుగురు దివ్యాంగులకు మంత్రి చేతుల మీదుగా బ్యాటరీ ట్రై సైకిళ్లను అందజేశారన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, మహిళా అధ్యక్షురాలు ఊర్మిళారెడ్డి, కార్యదర్శి అనురాధ శర్మ, మురళీధర్ రెడ్డి, పెంబర్తి శ్రీనువాస్, జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ చిల్లర రాజకీయాలు మానుకోవాలి

దిల్‌సుఖ్‌నగర్: బీజేపీ నాయకులు ఫ్లెక్సీల చిల్లర రాజకీయాలు మానుకోవాలని మహేశ్వరం నియోజక వర్గం బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. ఆర్‌కేపురంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జీహెచ్‌ఎంసీ అధికారులు ఫ్లెక్సీలు తొలగిస్తే మంత్రి సబితారెడ్డికి ఏం సంబంధమని, ఈ విషయంలో బీజేపీ నేత అందెల శ్రీరాములు అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని అన్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కట్టిన ఫ్లెక్సీలకు కూడా చలాన్లు విధించారన్నారు. ఫ్లెక్సీలు తొలగించాలని మంత్రి అనుకుంటే మీ పార్టీ ఫ్లెక్సీలు ఒక్కటైనా ఉంటుందా అని ప్రశ్నించారు. పాదయాత్ర పేరుతో కాలనీలు తిరుగుతూ నాయకులకు, ప్రజలకు ఇష్టం లేకున్నా బీజేపీ కండువాలు కప్పి సోషల్ మీడియాలో వారిని బద్నాం చేస్తున్నారని అరవింద్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్లెక్సీల కోసం జీహెచ్‌ఎంసీ ఎదుట ధర్నా చేశారు కానీ.. మహేశ్వరం నియోజకవర్గంలోని సమస్యలపై ఏనాడైనా ధర్నా చేశారని అన్నారు. ఇప్పటికైనా బీజేపీ రౌడీ రాజకీయాలు మానుకోవాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మంత్రి రవీందర్ రావు, ఆర్గనైజేషన్ సెక్రటరీ దుబ్బాక శేఖర్, నియోజక వర్గ ఉద్యమకారుల కన్వీనర్ న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్ , రామాచారి, కొండ్ర శ్రీనివాస్, లింగ స్వామి గౌడ్, వెంకటేష్ గౌడ్, ఎస్కే మహమ్మద్, ముచింతల జగన్, శ్రీమాన్ నారాయణ, శ్రీనివాస్ ఉన్నారు.

బంగారు తెలంగాణ దిశగా పరుగు

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే

కడ్తాల్: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రావిచేడ్ గ్రామానికి చెందిన రాములు, వెంకటేశ్, శివకుమార్‌లతో పాటు 20 మంది బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం బంగారు తెలంగాణ దిశగా పరుగులు పెడుతోందన్నారు. రైతుబంధు, రైతుబీమా, బీసీబంధు, దళితబంధు, ఆసరా పింఛన్లు, 24 గంటల ఉచిత విద్యుత్, షాదీముబారక్, కల్యాణలక్ష్మి తదితర పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకావడం ఖాయమన్నారు. జెడ్పీటీసీ విజితారెడ్డి ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమం బీఆర్‌ఎస్‌కు రెండు కళ్లు

- అన్ని వర్గాల సంతోషమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రతిపక్షాలను ప్రజలు విశ్వసించడం లేదు
- అబ్ధిదారులకు గృహలక్ష్మి
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి


బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీపీ తదితరులు

యాచారం: అన్ని వర్గాల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ సర్కార్ కృషి చేస్తోందని, రాష్ట్రంలో ప్రతిపక్షాలను ప్రజలు విశ్వసించడం లేదని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మార్చి నెలలో మంతన్‌గౌరెల్లి, కేసీతండా గ్రామాల్లో వడగళ్ల వలన 621 రేకుల ఇళ్లకు రంధ్రాలు పడి దెబ్బతిన్నాయి. అయితే ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిహారాన్ని మంజూరు చేయించారు. బుధవారం మంతన్‌గౌరెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాధితులకు రూ.53.11 లక్షల పరిహారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ వడగళ్ల వల్ల ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు గతంలో ఎప్పుడు పరిహారం అందలేదని, తానే స్వయంగా ఆర్థిక మంత్రి హరీశ్‌రావుతో ప్రత్యేకంగా మాట్లాడి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. త్వరలో గ్రామంలోని పేదలందరికి గృహలక్ష్మి పథకం కింద ఇళ్లు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారికి పింఛన్లు, రేషన్ కార్డులు, గృహలక్ష్మి, బీసీబంధు, దళితబంధు పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం బీఆర్‌ఎస్‌కు రెండు కళ్లు అని వ్యాఖ్యానించారు.

కిషన్‌రెడ్డికి విజ్ఞప్తి

గృహలక్ష్మి, బీసీబంధు, దళితబంధు తదితర సంక్షేమ పథకాలను గ్రామాల్లో గ్రామ సభలు పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేయాలని కిషన్‌రెడ్డికి ఎంపీపీ సుకన్య విజ్ఞప్తి చేశారు. గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక అధికార పార్టీ ఆధ్వర్యంలో జరుగుతోందని ఆరోపించారు. దీంతో కొద్దిసేపు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ శ్రేణుల మధ్యన తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఎమ్మెల్యే జోక్యం చేసుకొని నచ్చజెప్పగా ఉద్రిక్తత సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతి నాయక్, తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీమా సుగమ్‌తో నిరుద్యోగం

హుడాకాంప్లెక్స్: బీమా సుగమ్ వల్ల దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పదహారు లక్షల మంది ఇన్సూరెన్స్ ఏజెంట్ల జీవితాలు రోడ్డున పడతాయని ఆలిండియా లియాఫీ 64 సెక్రటరీ జనరల్ శ్రీనివాసచారి అన్నారు. బుధవారం సరూర్‌నగర్ మండల కేంద్రంలోని లియాఫీ భవన్‌లో జరిగిన ఎల్‌ఐసీ ఆఫ్ ఇండియా చైతన్యపురి బ్రాంచి ఏజెంట్ల ఈసీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఐఆర్‌డీఏ ప్రవేశపెట్టిన బీమా సుగమ్‌తో ఏజెంట్లకు కలిగే నష్టాలను వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఇన్సూరెన్స్ ఏజెంట్లు ఉపాధి కోల్పోతారని, భవిష్యత్తులో నిరుద్యోగ సమస్య తలెత్తుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీమా సుగమ్‌ను ఏజెంట్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎం.ఎస్.మూర్తి, వెంకటేశం, శ్రీరాం, శ్రీనివాస్, గూడె శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సాయిచంద్ సేవలు చిరస్మరణీయం

కడ్తాల్: తెలంగాణ ఉద్యమ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ అందించిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కొనియాడారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సాయిచంద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిచంద్ చిత్రపటానికి ఎమ్మెల్యేతో పాటు, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ విజితారెడ్డి, సర్పంచ్ లక్ష్మీనర్సింహరెడ్డి, రైతుబంధు జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు మహేశ్, బిక్షపతి, నర్సింహ, రాంచంద్రయ్య, శ్రీను. జంగయ్య, సురేశ్ ఉన్నారు.

మాట నిలబెట్టుకోకపోతే పతనమే..

- ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో పెట్టాలి
- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు బాబు మాదిగ


మోకాళ్లపై నిరసన వ్యక్తంచేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు

మహేశ్వరం: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టకపోతే బీజేపీకి తగిన బుద్ధి చెబుతామని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రావుగళ్ల బాబు మాదిగ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి 9 ఏళ్ల దాటినా నెరవేర్చలేదన్నారు. మాదిగల ఓట్లతో గద్దెనెక్కిన బీజేపీ.. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే పతనం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రవి మాదిగ, కృష్ణ మాదిగ, శేఖర్, అర్జున్, శ్రీధర్ పలువురు పాల్గొన్నారు.

మహిళా సంఘాల బలోపేతానికి కృషి

జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి


మహిళా సమాఖ్య నివేదికను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ తదితరులు

కందుకూరు: మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, డీఆర్‌డీఏ ఏపీడీ జంగారెడ్డి అన్నారు. బుధవారం మండల మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశాన్ని అధ్యక్షురాలు కుంచెం కవిత అధ్యక్షతన నిర్వహించారు. ఆర్థిక సంవత్సరంలో విజయాలు, గ్రూప్‌లకు అందించిన బ్యాంక్ లింకేజ్ రుణాలు, ఉపాధి కల్పన తదితర విషయాలను వివరించారు. 2022–23 ఆర్థిక సంవత్సరంలో రూ.7.12 లక్షల లాభం వచ్చినట్లు అధ్యక్షురాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబాలు, తద్వారా గ్రామాలు, దేశం బాగుపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో డీపీఎం ఐబీ స్వర్ణలత, ఎంపీడీఓ వెంకట్రాములు, ఏపీఎం కవిత, ఏపీపీ రవీందర్ రెడ్డి, సమాఖ్య కార్యదర్శి రేవతి తదితరులు పాల్గొన్నారు.

గణపతి మహరాజ్‌కి జై

నవరాత్రోత్సవాల్లో భాగంగా నిత్యపూజలు అందుకుంటున్న గణపతులను దర్శించుకునేందుకు భక్తుల రద్దీ పెరుగుతోంది. ముఖ్యంగా బాలాపూర్ వినాయకుని దర్శనం కోసం సాధారణ భక్తులతో పాటు వీఐపీల క్యూ అంతకంతకూ రెట్టింపవుతోంది.

– సాక్షి, నెట్‌వర్క్


బాలాపూర్ గణనాథున్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ అనిత


మహేశ్వరం: మండపంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్‌ను సన్మానిస్తున్న మున్నూరుకాపు సంఘం నాయకులు


బడంగ్‌పేటలో వీరాంజనేయ భక్త సమాజం ఉత్సవ సమితి నిర్వాహకులు


బాలాపూర్ గణనాథున్ని దర్శించుకున్న తహసీల్దార్ మాధవిరెడ్డి


హుడాకాంప్లెక్స్‌లో.. ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా